# ఎలగందల్ టైమ్స్


సంపుటి: 02
సంచిక: 293

ప్రతి అక్షరం ప్రజల కోసం..

తెలుగు దినపత్రిక | కరీంనగర్ | ఆదివారం 27, ఏప్రిల్ 2025




పాహేల్గాంలో హిందువులపై పాకిస్థానీ ప్రేరేపిత తీవ్రవాదుల చేతిలో అసువులు బాసిన అమాయక హిందూ సోదరులకు ఆత్మ శాంతించాలని, వారిని చంపిన తీవ్రవాదాన్ని కండిస్తూ శనివారం సాయంత్రం మార్క్‌ఫెడ్ వాకర్స్ అసోసియేషన్ పక్షాన, సీహెచ్ రాజీవ్ మెమోరియల్ యూత్ క్లబ్ పక్షాన కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. రాంనగర్ కూడలిలో తీవ్రవాదం దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ అసోసియేషన్ అధ్యక్షుడు కల్వకుంట్ల ప్రమోద్ రావు, ప్రధాన కార్యదర్శి గిరిధర్, అసోసియేషన్ బాధ్యులు బీర్ల రాజు, శ్రీధరాచారి, సురేందర్, లక్ష్మణ్, బ్యాంక్ రాము తదితరులు పాల్గొన్నారు.



# నేడే బీఆర్ఎస్ రజతోత్సవం

- 1,213 ఎకరాల్లో సభకు ఏర్పాట్లు
- 154 ఎకరాల్లో మహాసభ ప్రాంగణం
- 500 మంది కూర్చునేలా ప్రధాన వేదిక
- 1,059 ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాట్లు
- 10 లక్షల వాటర్ బాటిళ్లు.. 16 లక్షల మజ్జిగ ప్యాకెట్లు

తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా పురుడు పోసుకున్న బీఆర్ఎస్‌కు 25 సంవత్సరాలు నిండాయి. 2001లో ఏర్పడి 2014లో రాష్ట్రాన్ని సాధించే దాకా పుట్టినగడ్డ విముక్తి కోసం లెక్కలేనన్ని పోరాటాలు చేసిన బీఆర్ఎస్, అధికారంలోకి వచ్చిన తరువాత పదేండ్ల పాటు సుపరిపాలన అందించి దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణను నిలిపింది. 17 నెలల క్రితం రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో కేవలం 2.05శాతం ఓట్ల తేడాతో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్, స్వల్ప కాలంలోనే ప్రజాగ్రహానికి గురైన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై అలుపెరగని పోరాటం చేస్తున్నది. తెలంగాణ ప్రయోజనాలే పరమావధిగా పదిహేడు నెలల నుంచి అద్భుతంగా ప్రతిపక్ష పాత్ర పోషిస్తోంది. ఉద్యమ పార్టీగా పుట్టుకొచ్చిన బీఆర్ఎస్ నేడు 25 ఏళ్ల సంబురానికి ముస్తాబైంది. బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని బీఆర్ఎస్ 25 ఏళ్ల సంబురాలను నిర్వహిస్తోంది. దేశ చరిత్రలో కనీవిని ఎరుగని రీతిలో సిల్వర్ జూబ్లీ వేడుకలను నిర్వహించేందుకు సిద్ధమైంది. ఇందుకోసం వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తిలో 1,213 ఎకరాల్లో సభకు ఏర్పాట్లు చేశారు. 154 ఎకరాల్లో మహాసభ ప్రాంగణం ఏర్పాటు చేస్తుండగా.. 500 మంది కూర్చునేలా ప్రధాన వేదిక తీర్చిదిద్దారు. 1,059 ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేశారు. అలాగే 10 లక్షల వాటర్ బాటిళ్లు, 16 లక్షల మజ్జిగ ప్యాకెట్లు అందుబాటులో పెడుతున్నారు. వివిధ రూట్లలో 6 అంబులెన్స్‌లు, పరిసరాల్లో 12 వైద్యశిబిరాలు ఏర్పాటు చేశారు. 1,200 తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. పార్కింగ్ నిర్వహణకు 2,000 మంది వాలంటీర్లను నియమించారు. - కరీంనగర్, ఎలగందల్ టైమ్స్

2



కరీంనగర్‌లోని కోతిరాంపూర్ చౌరస్తా వద్ద శనివారం తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కటౌట్‌ను ఏర్పాటు చేసి కటౌట్‌కు గుమ్మడికాయతో మాజీమంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ దిష్టితీశారు.



ఉగ్రవాదుల కాల్పుల్లో మరణించిన పర్యాటకులకు నివాళులర్పిస్తూ శీలం శంకర్ కరీంనగర్ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలతో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శీలం శంకర్ మాట్లాడుతూ ఇంతటి ఘోరానికి పాల్పడిన వారిని వారికి మద్దతు ఇస్తున్నవారిని నామరూపాలు లేకుండా మట్టుపెట్టి భారత ప్రజలలో ఉన్న భయాందోళనలను పోగొట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శీలం శంకర్‌తోపాటు శరద్ ఆగ్రహరి, దీపక్ సింగ్, అవనీంద్ర పాండే, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## వక్ఫ్ సవరణ చట్టంతో పేద ముస్లింలకు మేలు

**బిజెపి సీనియర్ నాయకుడు కోమాల ఆంజనేయులు**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** పేద, మధ్యతరగతి ముస్లింల కోసమే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వక్ఫ్ చట్టం2005సవరణలు చేపట్టిందని బిజెపి సీనియర్ నాయకులు కోమాల ఆంజనేయులు తెలిపారు. శనివారం బిజెపి జిల్లా కార్యాలయంలో పశ్చిమ జోన్ కన్వీనర్ జాలి బాలరెడ్డి ఆధ్వర్యంలో వక్ఫ్ సవరణ చట్టం 2005 జన జాగరణ అభియాన్ కార్యశాల నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆంజనేయులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్ల కొరకు మైనారిటీలను వాడుకుందని, మోడీ ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అట్టడుగున ఉన్న పేద, మధ్యతరగతి ముస్లిం ప్రజలకు అందించాలని వక్ఫ్ చట్టంలోని లోపాలను సవరించిందే తప్ప ముస్లింలకు వ్యతిరేకం కాదని అన్నారు.పశ్చిమ జోన్ మాజీ అధ్యక్షులు నర హరి లక్ష్మారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డెడ్డి శ్రీని వాస్ (బాలు)శక్తి కేంద్రం ఇన్చార్జీలు, భూత్ అధ్యక్షులు, ముస్లిం మహిళలు, ఉప్పరపల్లి శ్రీనివాస్, మామిడి రమేష్, ఈ, తిరుమల్ రెడ్డి, కొంగల రాజిరెడ్డి, బొంగో ని పరశురాం, శీతల రమేష్ చంద్ర, అబ్బిడి మాధవరె డ్డి, పబ్బల్ల ఆంజనేయులు, చరవిష్ణువర్ధన్ రావు, మజీద్, రుక్సానా, అక్తర్, ముంతాజ్, యూ సుబ్ బీ పాల్గొన్నారు.

## రాహుల్‌ను విమర్శించే నైతిక హక్కు కవితకు లేదు

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లిక్కర్ కేసులో అడ్డంగా దొరికి జైలు పాలై ఆ తర్వాత మితిస్థిమితం కోల్పోయి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నదని కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నేతపై చేసిన కామెంట్‌పై స్పందించిన మహమ్మద్ అజీమ్ ఎమ్మెల్సీ కవిత ఉద్దేశించి మాట్లాడుతూ తాను రాజకీయంలో బలంగా ఉన్నానని అపోహలో దురుద్దేశ్యముతో రాహుల్ గాంధీని కల్వకుంట్ల కవిత విమర్శించడం జరుగుతుందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి పోకుండా నియోజకవర్గం ప్రజలలో సమస్యలను వినిపించకుండా అక్కడ ఉన్న ప్రజలు ఓటు వేసి గెలిపిస్తే ఆ ప్రజలను కూడా పట్టించుకోని నాయకుడు కవిత అన్నారు.



# నేడే బీఆర్ఎస్ రజతోత్సవం

- 1,213 ఎకరాల్లో సభకు ఏర్పాట్లు
- 154 ఎకరాల్లో మహాసభ ప్రాంగణం
- 500 మంది కూర్చునేలా ప్రధాన వేదిక
- 1,059 ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాట్లు
- 10 లక్షల వాటర్ బాటిళ్లు.. 16 లక్షల మజ్జిగ ప్యాకెట్లు

**(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)**

తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా పురుడు పోసుకున్న బీఆర్ఎస్‌కు 25 సంవత్సరాలు నిండాయి. 2001లో ఏర్పడి 2014లో రాష్ట్రాన్ని సాధించే దాకా పుట్టినగడ్డ విముక్తి కోసం లెక్కలేనన్ని పోరాటాలు చేసిన బీఆర్ఎస్, అధికారంలోకి వచ్చిన తరువాత పదేండ్ల పాటు సుపరిపాలన అందించి దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణను నిలిపింది. 17 నెలల క్రితం రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో కేవలం 2.05శాతం ఓట్ల తేడాతో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్, స్వల్ప కాలంలోనే ప్రజాగ్రహానికి గురైన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై అలుపెరగని పోరాటం చేస్తున్నది. తెలంగాణ ప్రయోజనాలే పరమావధిగా పదిహేడు నెలల నుంచి అద్భుతంగా ప్రతిపక్ష పాత్ర పోషిస్తోంది. ఉద్యమ పార్టీగా పుట్టుకొచ్చిన బీఆర్ఎస్ నేడు 25 ఏళ్ల సంబురానికి ముస్తాబైంది. బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని బీఆర్ఎస్ 25 ఏళ్ల సంబురాలను నిర్వహిస్తోంది. దేశ చరిత్రలో కనీవిని ఎరుగని రీతిలో సిల్వర్ జూబ్లీ వేడుకలను నిర్వహించేందుకు సిద్ధమైంది. ఇందుకోసం వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తిలో 1,213 ఎకరాల్లో సభకు ఏర్పాట్లు చేశారు. 154 ఎకరాల్లో మహాసభ ప్రాంగణం ఏర్పాటు చేస్తుండగా.. 500 మంది కూర్చునేలా ప్రధాన వేదిక తీర్చిదిద్దారు. 1,059 ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేశారు. అలాగే 10 లక్షల వాటర్ బాటిళ్లు, 16 లక్షల మజ్జిగ ప్యాకెట్లు అందుబాటులో పెడుతున్నారు. వివిధ రూట్లలో 6 అంబులెన్స్‌లు, పరిసరాల్లో 12 వైద్యశిబిరాలు ఏర్పాటు చేశారు. 1,200 తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. పార్కింగ్ నిర్వహణకు 2,000 మంది వాలంటీర్లను నియమించారు.

### విజయవంతంగా ప్రతిపక్ష పాత్ర

లగచర్లలో గిరిజన రైతులపై కాంగ్రెస్ చేసిన దాష్టికాలను యావత్ దేశం దృష్టికి తీసుకుపోవడంలో బీఆర్ఎస్ విజయవంతం అయింది. మూసీ, హైడ్రా బాధితులకు అండగా నిలబడింది. మొన్నటి హెచ్.సి.యూ విద్యార్థుల పోరాటానికి వెన్నుదన్నుగా నిలిచి 400 ఎకరాల పచ్చటి అటవీ భూమిని కాపాడుకుంది. అక్కడి వన్యప్రాణులకు నిలువ నీడ లేకుండా చేయాలనుకున్న రేవంత్ ప్రభుత్వ దమనకాండను దేశం ముందుంచింది. త్యాగాల పునాదుల మీద అవతరించిన తెలంగాణను ఖతం పట్టించాలనుకుంటున్న కాంగ్రెస్ కుట్రలను ఎదుర్కొంటూనే తన 25 ఏండ్ల రజతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు బీఆర్ఎస్ రెడీ అయింది.

### చరిత్రలో నిలిచేలా ఆవిర్భావ సభ

తెలంగాణ రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా 2001 ఏప్రిల్ 27న ఏర్పడిన తెలంగాణ ప్రజల ఇంటిపార్టీ బీఆర్ఎస్ 25 ఏండ్ల పండుగను చరిత్రలో నిలిచిపోయేలా నిర్వహించబోతున్నారు. లక్షలాదిగా తరలివచ్చే జనానికి అందుకు తగ్గట్టుగానే తాత్కాలిక వసతి సౌకర్యాలు సిద్ధమయ్యాయి. వరంగల్ జిల్లా ఎల్కతుర్తి రైతులు స్వచ్ఛందంగా ఇచ్చిన 1,213 ఎకరాల్లో రజతోత్సవ సభ కోసం బీఆర్ఎస్ పార్టీ ఘనంగా ఏర్పాట్లు చేసింది. మహాసభ ప్రాంగణాన్ని 154 ఎకరాల్లో సిద్ధం చేసింది. 500 మంది కూర్చునేలా గులాబీ రంగులతో వేదికను తీర్చిదిద్దారు. వేదిక పక్కనే కళాకారుల ఆట-పాట కోసం ప్రత్యేకంగా మరో స్టేజ్ ను ఏర్పాటుచేశారు. ఇక ఎల్కతుర్తికి వచ్చే అన్ని రోడ్డు మార్గాల్లో చెత్తను, ముండ్ల చెట్లను తొలగించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశారు. ప్రతి రోడ్డుకు ఇరువైపులా మొరం పోసి చదును చేశారు. ఇక సభకోసం రాష్ట్రంలోని నలుమూలల నుంచి దాదాపు 50 వేల వాహనాల వస్తాయని అంచనా వేస్తున్నారు. పార్కింగ్ కోసం 1,059 ఎకరాలను కేటాయించారు. వీఐపీ వాహనాల కోసం సభావేదిక ఎడమ భాగం, వెనుక భాగంలో పార్కింగ్‌ను ఏర్పాటుచేశారు. సభకు వచ్చే ప్రజల కోసం లక్షకుపైగా కుర్చీలను ఏర్పాటు వేశారు. మహిళల కోసం ప్రత్యేక కుర్చీలు వేసి బారికేడ్లు పెట్టారు. లైట్లు, ఎల్ఈడీల కోసం 200 భారీ జనరేటర్లను ఏర్పాటుచేశారు. కేసీఆర్ అందరికీ స్పష్టంగా కనిపించేలా 20/50 సైజుతో కూడిన 23 ఎల్ఈడీ భారీ స్క్రీన్లు, భారీ సౌండ్ సిస్టంను చుట్టుపక్కల ఏర్పాటుచేశారు.

## సభ సరికొత్త చరిత్రను సృష్టించబోతోంది

**బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

ఓరుగల్లు వేదికగా జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు గులాబీ సైనికులతో పాటు తెలంగాణ సబ్బండవర్గాల ప్రజలు లక్షలాదిగా తరలిరావాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పార్టీ ముఖ్య నేతలతో కేటీఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి గ్రామంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి ఉదయాన్నే గులాబీ జెండాలు ఆవిష్కరించుకొని కదలిరావాలని సూచించారు. పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జరుగుతున్న ప్రతిష్టాత్మకమైన సభ కాబట్టి సభకు హాజరయ్యే వారు గులాబీ రంగు దుస్తులు ధరించి రావాలని కోరారు. రాష్ట్ర నలుమూలల నుంచి సభకు తరలిరావాలనే ఉత్సాహం ప్రజల్లో పెద్ద ఎత్తున ఉందని, వారందరినీ సమన్వయం చేసుకొని అనుకున్న సమయానికి సభా ప్రాంగణానికి చేరుకునేలాగా ప్రణాళిక వేసుకోవాలని కోరారు. పార్టీ సిల్వర్ జూబ్లీ సభకు తరలివచ్చే ప్రతి వాహనానికి అన్ని వైపులా గులాబీ జెండాలను కట్టుకుని ఉత్సాహంగా బయలుదేరాలని కోరారు. ఎండల వల్ల ఇబ్బంది లేకుండా ప్రతి బస్సులో మంచినీళ్ల బాటిళ్ళు, మజ్జిగ ప్యాకెట్లతోపాటు భోజన వసతికి సంబంధించిన ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. తెలంగాణ నలువైపుల నుంచి తరలివచ్చే వాహనాలు ట్రాఫిక్ జామ్ కాకుండా ఇప్పటికే రూట్ మ్యాప్ పంపించామని, దానికి అనుగుణంగానే ఆయా రూట్లలో సభ స్థలికి చేరుకోవాలని తెలిపారు. సభా ప్రాంగణానికి 30 కిలోమీటర్ల దూరం నుంచి రోడ్లపై ఎక్కడ వాహనాలు నిలపరాదని, నేరుగా వారికి సూచించిన పార్కింగ్ స్థలాలకు చేరుకొని మాత్రమే వాహనాలను నిలపాలని సూచించారు. అనేక ప్రాంతాల్లో పార్టీ వాలంటీర్లు ఎప్పటికప్పుడు గైడ్ చేసేందుకు సిద్ధంగా ఉంటారని వెల్లడించారు. సభకు చేరుకున్న వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎక్కడికక్కడ మంచినీటి బాటిళ్లతోపాటు, మజ్జిగ ప్యాకెట్లు అందించేందుకు వాలంటీర్లు సిద్ధంగా ఉంటారని తెలిపారు. చారిత్రక సభలో కేసిఆర్ గారి ప్రసంగంపై అన్ని వర్గాల్లో పెద్ద ఎత్తున ఆసక్తి నెలకొని ఉందని, రాష్ట్ర రాజకీయాల్లో ఈ సభ సరికొత్త చరిత్రను సృష్టించబోతుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

# కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్ రాష్ట్రంలోనే మోడల్‌గా నిలవాలి..

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ లోని రీజినల్ స్పోర్ట్స్ స్కూలు రాష్ట్రంలోనే మాడల్ గా ఉండేలా అభివృద్ధి పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కరీంనగర్ లోని ఉజ్వల పార్కు సమీపంలో ఉన్న రీజినల్ స్పోర్ట్స్ స్కూల్లో చేపట్టిన అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ స్కూల్ అధికారులకు అభివృద్ధి పనులపై సూచనలు సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పోర్ట్స్ స్కూల్ లో చేపట్టిన అభివృద్ధి పనులు సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. స్పోర్ట్స్ స్కూల్ లో చేపట్టిన వివిధ పనులను పరిశీలించారు. స్పోర్ట్స్ స్కూల్ చుట్టూ ఏర్పాటు చేస్తున్న ఫెన్సింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే స్కూల్లో క్రీడాకారులను ఆకట్టుకునేలా మొక్కలు నాటాలని, అదేవిధంగా ఫౌంటెన్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫూల్ దేశాయ్, జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రీనివాస్ గౌడ్, పిఆర్ డి ఈ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

**భవిత సెంటర్లకు గ్రాండ్ లుక్**

ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం ఏర్పాటు చేసిన భవిత సెంటర్లు వారి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దేలా క్రియేటివిటీని ప్రదర్శించి ఆధునీకరించా లని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. కరీంనగర్లోని ముక్రాంపురంలో ఉన్న భవిత సెంటర్ ను శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి సందర్శించారు. జిల్లాలో 16 భవిత సెంటర్ లను ఆధునీకరిస్తున్న నేపథ్యంలో అధికారులకు దేశానిర్దేశం చేశారు. భవిత సెంటర్ లను ఏ విధంగా తీర్చిదిద్దాలి.. ఏ ఏ పనులు చేపట్టాలి.. పిల్లలకు ఆకట్టుకునేలా ఆధునీకరించే పనులు చేపట్టాలని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముక్రంపుర లోని భవిత సెంటర్ ను మొదట ఒక మోడల్ గా గ్రాండ్ లుక్ ఉండేలా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు భవిత సెంటర్లలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. జిల్లాలోని 16 భవిత సెంటర్లను ఆధునీకరించే పనులు త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఆయా సెంటర్ల అభివృద్ధి కోసం తాము నిరంతరం ముందుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫూల్ దేశాయ్, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, జిసి డివో కృపారాణి, ప్లానింగ్ కోఆర్డినేటర్ మిల్కురి శ్రీనివాస్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## ఉగ్ర మూకల దాడికి నిరసన

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** జమ్మూ కాశ్మీర్ పహాల్గాం లో ఉగ్రమూకల దాడిని నిరసిస్తూ హిందూ ఐక్యవేదిక పిలుపుమేరకు చేపట్టిన సుల్తానాబాద్ బంద్ సంపూర్ణంగా జరిగింది. వ్యాపారస్తులు , అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా సుల్తానాబాద్ బంద్ కు సహకరించి విజయవంతం చేశారు. బంద్ ప్రోగ్రాంలో పాల్గొన్న ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు గుర్రాల మల్లేశం ముదిరాజ్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ ఉగ్రదాడులను ఖండించాలని, దేశం కోసం ఏకతాటిపై ఉండాలని, జరగబోయే ఎలాంటి పరిణామాలకైనా, కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు మద్దతుగా నిలవాలని కోరారు.

## తీవ్రవాదం నశించాలి..

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** జమ్ము కాశ్మీర్ లోని పహాల్గామ్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ.. యంగ్ లీడర్స్ యూత్ ఆధ్వర్యంలో కరీంనగర్ కోర్ట్ చౌరస్తా వద్ద ప్రాణాలు కోల్పోయిన వారికి అశ్రునివాళి అర్పించడం జరిగింది. కొవ్వొత్తులు వెలిగించి శ్రద్ధాంజలి ఘటించి వారికోసం రెండు నిముషాలు మౌనం పాటించి, తీవ్రవాదం నశించాలి.. నవ భారతం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో యంగ్ లీడర్స్ యూత్ సభ్యులు గాజుల రాజ్ కోటి, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జేరిపోతుల వాసు, సమతా సేవా ఫౌండేషన్ చైర్మన్ మరియు మదర్ తెరిస్సా జాతీయ అవార్డు గ్రహీత గాలిపెల్లి కుమార్, దాసారపు చందు, కరీంనగర్ రూరల్ మండల సీనియర్ నాయకులు దుబ్బాసి హరీష్ (చందు భాయ్) పవన్, శ్రీరామ్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.






## ఉగ్రవాద దాడిలో మృతిచెందిన వారికి నివాళి

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కాశ్మీర్లో పర్యటనకు వచ్చిన టూరిస్టులపై ఉగ్రవాదులు దాడి చేయడం అమానుష చర్య అని ఇలాంటి దుర్మార్గమైన, హేయమైన చర్యకు పాల్పడిన ముష్కరులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని భవానీ సాహిత్య వేదిక కరీంనగర్ జిల్లా అధ్యక్షులు వైరాగ్యం ప్రభాకర్ అన్నారు. అభ్యుదయ రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది గులాబీల మల్లారెడ్డి మాట్లాడుతూ ఉగ్రవాదం దేశాభివృద్ధికి గొడ్డలిపెట్టని, ఉగ్రవాదంపై ఉక్కు పాదం మోపాలని అన్నారు.పహల్గాం సంఘటనలో మరణించినవారికి ఈ సందర్భంగా నివాళులు అర్పించారు.వావిలాలపల్లిలోని గులాబీల మల్లారెడ్డి బిల్డింగ్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ తెలుగు భాషా సంరక్షణ సంఘం ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి కిషన్, తెలుగు రక్షణ వేదిక అధ్యక్షులు అన్నాడి గజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గంప ఉమాపతి, పద్యకవి బొద్దుల లక్ష్మయ్య, తెలంగాణ లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి పెద్దిరాజు సత్యనారాయణ రాజు,వెల్మల జయపాల్ రెడ్డి, మియాపురం శ్రీనివాస్, గజవాడ అశోక్ పాల్గొన్నారు.

## రాష్ట్రానికి టీఆర్ఎస్ ఏం చేసింది

**ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్**



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** తెలంగాణ ఉద్యమ పేరుతో ఆ రోజు కోట్ల రూపాయలు దండుకొని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత సెంటిమెంట్ పేరుతో అధికారంలోకి వచ్చినటువంటి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాల కాలంలో తెలంగాణ సమాజంతో పాటు తెలంగాణ ప్రజలకు ఏం చేసిందో జరగబోయే రజతోత్సవ వేడుకగా ప్రజలారా నిలదీయాలని జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ సూచించారు. అబద్ధపు హామీలతో కల్లిబొల్లి మాటలతో తుపాకి రాముని మాటలతో అధికారంలోకి వచ్చినటువంటి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి కేవలం దాచుకో దోచుకో అనే సిద్ధాంతాన్ని అమలు చేసింది తప్ప ఎక్కడ కూడా ప్రజలకు చేసింది ఏమీ లేదని, దానికి తోడు కాళేశ్వరంలో లక్షల కోట్లు కూని చేసి, ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి కేవలం కుటుంబంలో వ్యక్తుల కోసం పనిచేసిన పార్టీ బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా? అని నిలదీశారు.

## సొంతగూటికి చేరిన చొప్పరి

**హుస్నాబాద్, ఎలగందల్ టైమ్స్:** గత 45 రోజుల క్రితం దుబాయ్ వెళ్లిన దుబాయిలో అనారోగ్యంతో బాధపడుతున్న చొప్పరి లింగయ్య వీడియో పంపగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్ పేరు పెట్టి నన్ను ఇంటికి ఎలాగైనా తీసుకువెళ్ళండి సార్ అని చెప్పి ఒక వీడియో పంపడం జరిగింది. అందుకు పొన్నం ప్రభాకర్ స్పందించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఎన్నారై అడ్వైజరీ కమిటీ చైర్మన్ డాక్టర్ బి ఎం వినోద్ కుమార్ కి విషయం తెలపడంతో వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి రెడ్డి స్పందించి ఎన్నారై డిపార్ట్మెంట్ చిట్టి బాబుకి విషయాన్ని పూర్తిగా తెలపడం జరిగింది. ఇలా అందరుకలిసి అతన్ని తీసుకువచ్చారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**మాజీ మంత్రి, కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ శనివారం వారి క్యాంపు కార్యాలయంలో 81మంది లబ్ధిదారులకు సుమారు 21,73,500 రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశారు.**



## విఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్విమ్మింగ్ క్యాంప్

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** విద్యతో పాటు విద్యార్థులకు క్రీడల పట్ల అవగాహన కల్పించి వాటిలో నైపుణ్యం సాధించే విధంగా వనరులను అందజేయాలని తద్వారా వారు విజయాలను సొంతం చేసుకుంటారని విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో నిర్వహిస్తున్న ఉచిత స్విమ్మింగ్ శిబిరాన్ని సందర్శించి నిర్వహిస్తున్న తీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు పలు సూచనలు చేశారు మరియు క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ క్యాంపులో భాగంగా విద్యార్థులకు స్విమ్మింగ్ లోని వివిధ రకాల పద్ధతులతో పాటు సిమ్మింగ్ చేసే సమయాన పాటించేటువంటి నియమ నిబంధనలను నిపుణులతో శిక్షణ ఇప్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులందరూ నిపుణులు సూచనలను పాటిస్తూ స్విమ్మింగ్ లో నైపుణ్యం పొందాలని సూచించారు మరియు పలు జాగ్రత్తలను పాటిస్తూ క్రీడా స్ఫూర్తిని పరిరక్షించాలని కోరారు. తల్లిదండ్రులు మరియు విద్యార్థులందరూ విద్యతో పాటు క్రీడల అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు.

## బీసీ సంఘం ఆధ్వర్యంలో నివాళులు




**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కాశ్మీర్ పహాల్గంలో భారతీయులపై జరిగిన టెర్రరిస్టులు దాడికి నిరసనగా టెర్రరిస్టుల దాడిలో చనిపోయిన వారి ఆత్మ శాంతించా లని బీసీ సంక్షేమ, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులర్పించారు. శనివారం కరీంనగర్ లోని మహాత్మా జ్యోతి బా పూలే మైదానంలో బీసీ సంక్షే మ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కొవ్వత్తులతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆర్డీఓ మహేశ్వర్, తహశీల్దార్ నరేంద్ర, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్, రాష్ట్ర కార్యదర్శి కోడూరి పరశురాం గౌడ్ పాల్గొన్నారు.

# పహాల్గాం దాడి అమానుషం

### జిల్లా గ్రంథాలయాల చైర్మన్ కేడం



**హుస్నాబాద్, ఎలగందల్ టైమ్స్:** ఉగ్రవాదులు విచక్షణ రహితంగా పహల్గాంలో కాల్పులు జరిపి అమాయకుల ప్రాణాలు బలి తీసుకున్న దుర్ఘటన అత్యంత బాధాకరమైనదని సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి అభిప్రాయపడ్డారు. పహల్గాం దుర్ఘటనను ఖండిస్తూ, మృతులకు నివాళి అర్పించాలనే లక్ష్యంతో స్థానిక కళాకారులు శుక్రవారం రాత్రి శాంతి యాత్ర నిర్వహించారు. డప్పు చప్పుల్లతో, పాటలతో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి మాట్లాడుతూ హింసామార్గం చాలా ప్రమాదకరమైనదని అన్నారు. 2000 ఏళ్ల క్రితమే బుద్ధుడు అహింసా మార్గాన్ని సూచించాడని అన్నారు. ఉగ్రవాద నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన చర్యలు చేపట్టాలని అన్నారు. దేశ ప్రజలందరినీ సమానంగా చూడాలని, కులాల పేరుతో, మతాల పేరుతో విభేదాలు సృష్టించరాదని పేర్కొన్నారు. ఉగ్రవాదుల దమన చర్యలను నిలువరించేందుకు దేశ ప్రజలంతా ఐక్యంగా ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జన జాగృతి కళా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ముక్కెర సంపత్ కుమార్, కళాకారులు తిప్పర్తి శ్రీనివాసులు, గడిపే బాలయ్య, కల్లెం లక్ష్మణ్, గడిపే చిన్న బాలు, అన్నబోయిన శ్రీనివాస్, అనుమోజు వెంకటేశం, బిజెపి నాయకులు దొడ్డి శ్రీనివాస్, కొత్తపల్లి అశోక్, రాయికుంట చందు, కనపర్తి సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు చిత్తారి రవీందర్, మరియాల రాజిరెడ్డి, కమ్యూనిస్టు నాయకులు కొయ్యడ కొమురయ్య, ఎగ్గోజు సుదర్శన చారి, నేషనల్ హ్యూమన్ రైట్స్ ఎన్జీవో జిల్లా అధ్యక్షులు పెందోట భూ శంకరాచారి, నాయకులు పోలోజు రవీందర్, ఇల్లందుల తిరుపతి, తగరం లక్ష్మణ్, చిలుపూరి రాజేష్, అనుమోజు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# చొప్పదండి బంద్.. మానవహారం

**చొప్పదండి, ఎలగందల్ టైమ్స్:** జమ్ము కాశ్మీర్ లోని పహల్గాంలో జరిగిన ఉగ్ర దాడిని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చొప్పదండి పట్టణంలో బంద్ పాటిస్తూ ఎన్టీఆర్ చౌరస్తా వద్ద మానవహారం నిర్వహించి పట్టణ వీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, ముద్దం తిరుపతిగౌడ్,ముద్దసాని రంగన్న, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం రమేష్ గౌడ్, మునిగాల సుధాకర్ గౌడ్, కడారి శంకర్, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, నెరుమట్ల మల్లేశం, మావురపు రాములు, ఈర్ల స్వామి, పత్తిపాక నరేష్, చిలుక సంజీవ్, చుప్ప శ్రీనివాస్, పెద్ది రాజేందర్, చిలుముల స్వప్న, గుంటి స్వరూప, గర్శకుర్తి సునీత, గడమల్ల గంగారం, దొంగరి రమేష్, గన్ను సంతోష్ రెడ్డి, నల్లాల అఖిల్, కూకట్ల రాజేష్, కొత్తూరు అజయ్, మరం శ్రీనివాస్, పాలూరి ప్రసాద్,పెద్ది శ్రీనివాస్, పిట్టల వెంకటేష్, జహంగీర్, రజాక్, చికట్ల గంగరాజు, అజయ్ బాబు, గంగరాజు, రాజేష్, నూనె చందు, రాజశేఖర్, శ్రీనివాస్, రాజేందర్, మచ్చ రమేష్, సంతోష్, కాంగ్రెస్ మండల నాయకులు యువజన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాకతీయ, శ్రీ చైతన్యలో మోసం

### ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రాము యాదవ్

**హుజురాబాద్, ఎలగందల్ టైమ్స్:** హుజూరాబాద్ పట్టణంలో ఉన్న శ్రీ కాకతీయ పాఠశాలలో శ్రీ చైతన్య పాఠశాల పేరుతో తల్లిదండ్రులను మోసం చేస్తున్న యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో హుజురాబాద్ మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతం ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేసబోయిన రాము యాదవ్ మాట్లాడుతూ. హుజూరాబాద్ పట్టణంలో ఉన్న శ్రీ కాకతీయ పాఠశాలలో శ్రీ చైతన్య పేరుతో 2023-24 విద్య సంవత్సరం ముగియక ముందే 2025-26 విద్య సంవత్సరం అడ్మిషన్లు చేస్తూన్నారని పి ఆర్ ఓ లను పెట్టుకొని ప్రచారం నిర్వహిస్తున్నారని శ్రీ కాకతీయ పాఠశాలలో శ్రీచైతన్య కార్పొరేట్ పాఠశాలను నడుపుతున్నారని అన్నారు. శ్రీ కాకతీయ పాఠశాల అంటే శ్రీ చైతన్య అనీ మా పాఠశాలలో ప్రవేశాలు పొందాలని గ్రామాల్లో తిరుగుతు పాఠశాలలో చేరకముందే ఫీజు వసూలు చేస్తు రసీదు ఇవ్వకుండా తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. దీనిపై విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి రాపెల్లి రోహిత్ తదితరులు పాల్గొన్నారు.



## సిద్దిపేట సీపీకి భారత నాణ్యత ప్రమాణాల బ్రోచర్ల అందజేత

**హుస్నాబాద్, ఎలగందల్ టైమ్స్:** ప్రపంచ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాలు ఆహారం మరియు సరఫరాల మంత్రిత్వ శాఖ డిల్లీ వారిచే వితరణ చేయబడిన భారత నాణ్యతా ప్రమాణాల బ్రోచర్లను తెలంగాణ రాష్ట్ర బి ఐ ఎస్ అధికారుల ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులకు శనివారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా పోలీస్ కమీషనర్ బి. అనురాధ ఐపీఎస్ కు బీఐఎస్ కేర్ యాప్ గురించి వివరించడం జరిగింది. భారత నాణ్యతా ప్రమాణాల సంస్థ (బీ ఐ ఎస్) వివిధ రకాల వస్తువులు,వాహనాలు పరికరాలు, పనిముట్లు తినుబండారాలు, ఆహార ఉత్పత్తులు వంట నూనెలు, బంగారు ఆభరణాలు, వస్త్రములు మందులు, పురుగు మందులు, ఎరువులు, విత్తనాలు లాంటి అనేక రకాల ఉత్పత్తుల తయారీ కోసం నాణ్యతా ప్రమాణాలను వినియోగదారులు తనిఖీ చేసుకొనుటకు ఉపయోగపడే బీఐఎస్ కేర్ యాప్ ఉపయోగం మొదలగు వివరాలతో కూడిన బ్రోచర్లను రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య కరీంనగర్ రీజియన్ కార్యదర్శి బూట్ల రాజమల్లయ్య, బి ఐ ఎస్ వాలంటీర్ కక్కెర్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యాట్కో కరీంనగర్ రీజియన్ కార్యదర్శి బూట్ల రాజమల్లయ్య మాట్లాడుతూ వినియోగదారులు వస్తువుల కొనుగోలులో అప్రమత్తంగా ఉండాలని ఇందుకు ప్రతి ఒక్కరూ బీ ఐ ఎస్ కేర్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని అందులో వస్తువు నాణ్యతా వివరాలను తెలుసుకోవచ్చని తెలిపారు.




Get enough sleep
Get sufficient sleep. Quality sleep is as important to our health
Sleep is our body's repair mechanism.
Helpline :
9985 104 108
FORTUNE
MEDCARE HOSPITAL
Ray of HOPE
Behind Civil Hospital, Karimnagar